గుంటూరు మెడికల్ : గుంటూరుకు చెందిన ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, శ్రీ రామచంద్ర జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్ అధినేత డాక్టర్ పోట్ల శివయ్యకు ఇటీవల విదేశీ వైద్యుల ప్రశంసలు లభించాయి. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన విలేకరులకు వివరించారు. ఈనెల 11, 12 తేదీల్లో సింగపూర్‌లో ఆర్థోపెడిక్ అసోసియేషన్ 39వ వార్షిక సైంటిఫిక్ సమావేశం జరిగిందని, ఈ సమావేశానికి భారతదేశం తరపున తనతో పాటు, నలుగురు హాజరయ్యారని